గత రెండేళ్ళుగా ప్రపంచవ్యాప్తంగా

తెలుగు సాహిత్యాభిమానులందరినీ విశేషంగా అలరిస్తున్న

**'కౌముది'** **(www.koumudi.net)** వెబ్ మాసపత్రిక

మరియు

**'రచన'** మాసపత్రిక సంయుక్త నిర్వహణలో

తెలుగు కథ శతవార్షికోత్సవాల సందర్భంగా

# కథల పోటీ

**రచయిత/త్రులకి సూచనలు**

- కథాంశం ఏదైనా మానవీయ విలువలకి పెద్దపీట వేసే రచనల్ని ఆహ్వానిస్తున్నాం.
- ఇంతకు ముందు ఎక్కడా (ప్రింట్ పత్రికలలో కానీ, వెబ్ పత్రికలలో కానీ, వ్యక్తిగత బ్లాగులలో కానీ) ప్రచురితంకాని రచనలని మాత్రమే పోటీకి పంపించండి
- ఇప్పటికే ఎక్కడైనా పరిశీలనలో ఉన్న రచనలు కూడా పోటీకి అర్హం కావు.
- పై అంశాలని ధృవీకరిస్తూ హామీపత్రం తప్పని సరిగా జతపరచాలి. హామీపత్రం లేని రచనలు పరిశీలించబడవని గమనించగలరు.
- ప్రచురణకు అంగీకరించని వ్రాతప్రతులని త్రిప్పి పంపడం సాధ్యం కాదు. వాటి కాపీలు తీసి ఉంచుకోవడం మంచిది.
- రచనకు ఏ కలం పేరు వాడినా రచయిత/త్రి అసలు పేరు, పూర్తి చిరునామా తప్పని సరిగా వ్రాయాలి.
- పోటీలలో ఏ బహుమతి పొందిన కథనైనా, ఫలితాలు వెలువడిన తరువాత రచయిత/త్రి వెనక్కి తీసుకునే అవకాశం లేదని గమనించండి.
- వ్రాతలో కథ 10 పేజీలు మించకుండా ఉంటే మంచిది.
- పోటీ ఫలితాలు **www.koumudi.net** లోనూ, **'రచన'** మాసపత్రిక (ఏప్రిల్ 2009 సంచిక) లోనూ ప్రచురించబడతాయి.
- బహుమతుల విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
- బహుమతి పొందిన కథలు **'కౌముది'** వెబ్ పత్రికలోను, **'రచన'** మాసపత్రికలోను ప్రచురించబడతాయి.
- **<u>బహుమతులు :</u> పోటీకి వచ్చిన కథలలో ఉత్తమమైన 20 కథలకు ఒక్కొక్కదానికీ రూ.1500/-**

  **సాధారణ ప్రచురణకి స్వీకరించిన కథకి ఒక్కొక్కదానికీ రూ.500/-**

  **అత్యుత్తమ కథకి పదివేల రూపాయలు TeluguPeople వారి విశేష పురస్కారం (రూ.10,000/-) ఒక బహుమతి.**

**పోటీ కథలు అందవలసిన తేది : జనవరి 31, 2009**

**ఫలితాల ప్రకటన : ఏప్రిల్ 1, 2009**

**మీ రచనలు పంపించాల్సిన చిరునామా :** 'రచన' మాసపత్రిక<br>1-9-286/2/**P**, విద్యానగర్ ,<br>హైదరాబాదు 500 044<br>(or) Email : **editor@koumudi.net**

శతవసంతాల తెలుగు కథకి నీరాజనం! - ఉత్తమ కథలకి సముచిత పురస్కారం!

# తెలుగు కథ శతవార్షికోత్సవాల సందర్భంగా

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా స్థాపితం 1994

అమెరికా తెలుగు సాహిత్య వేదిక

**బహుమతులు : US $ 250 చొప్పున ఐదు**
**మూడు స్వదేశాంధ్ర కథకులకు**

**రచయిత / రచయిత్రులకు సూచనలు**

- కథాంశం తెలుగువారి సంస్కృతికి, జీవన విధానాలకి దర్పణం పట్టేదిగా ఉండాలి.
- ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం కాని రచనల్ని మాత్రమే పోటీకి పంపాలి. హామీపత్రం తప్పనిసరి!
- కథలు వ్రాతప్రతిలో 10-12 పేజీలు ఉంటే ఉభయతారకం.
- ఇ-మెయిల్ ద్వారా పంపబడే సాఫ్ట్ కాపీ కథలు పంపాల్సిన చిరునామాలు : rvanguri@wt.net & gmrsivani@gmail.com
- ప్రచురణకు స్వీకరింపబడని కథలను త్రిప్పి పంపడం సాధ్యం కాదు. అంచేత విధిగా జెరాక్స్ కాపీలు ఉంచుకోవాలి.
- న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు.
- కథకులు తమ చిరునామా; ఫోన్ నెం; ఇ-మెయిల్ వివరాలు స్పష్టంగా రాయాలి.
- పొట్టి పేర్లు, కలంపేర్లు ఉపయోగిస్తుంటారు కొందరు కథకులు. అంచేత చెక్కుల మీద రాయాల్సిన పేరు స్పష్టంగా తెలియజేయాలి.

**ముగింపు తేది : జనవరి 15, 2009**

**బహుమతి ప్రదానం :: ఫిబ్రవరి 22, 2009న హైదరాబాద్‌లో**

**రచనలు పంపవలసిన చిరునామా :** *(To be written in English only)*

**VANGURI FOUNDATION OF AMERICA**
C/o GOLLAPUDI MARUTHI RAO
8/6 SARADAMBAL STREET, T. NAGAR, CHENNAI - 600 017 *(Tamil Nadu)*

# చందాదారులకు ముఖ్యవిజ్ఞప్తి!

'రచన' ప్రారంభించిన నాటి నుంచీ....

- ఒక్కసారి మాత్రం ధరను పెంచడం జరిగింది.
- పోస్టల్ ధరలు రెండుసార్లు పెరిగాయి
- అగ్గిపెట్టె ధర రెట్టింపయి రూపాయికి చేరింది. అలాగే అన్నీనూ!
- చందాదారులకు పత్రికపంపే బ్రవున్ కవర్ ధర 60 పైసల నుండి 150 పైసలకు చేరింది.
- న్యూస్ ప్రింట్ ధర రెట్టింపు అయింది.
- రవాణా ఖర్చులు మూడింతలయ్యేయి.
- చందాదారులకు పంపే ప్రతి ఒక్క ప్రతికీ, పోస్టేజి కాకుండా, 15 పైసలు సర్వీసు ఛార్జీ కట్టాలి పోస్టల్ వారికి.

ఇలా చెప్పుకుంటూ పోతే చాలా రకాలుగా పత్రికా నిర్వహణా వ్యయం భారీగా పెరిగిపోయి విశ్వరూప స్థాయిని చేరుకొంది. కర్ణుడి చావుకి కారణాలనేకం అన్నట్లుగా ఉంది పత్రికా నిర్వహణ పరిస్థితి. దీనికి తోడు –

*The Indian Postal Dept revised Foreign Postal Rates from 1st Sept 2008. The increase is very... very....very... high.... three folds. As per new rates the Surface Mail charges itself are more than the present Air Mail charges for Rachana mailing abroad. Earlier when the rates were revised during 1999 we have absorbed the increase. In addition, the existing Service "Registered Newspaper" has been discontinued. Hence we are, now, compelled to revise the Abroad Subscription rates, keeping view the revised Foreign Postal Rates, which will be effective from January 2009 issue. Trust all our Abroad subscribers will take the matter in its correct perspective and cooperate, in future also.*

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పత్రిక మనుగడ కోసం పత్రిక ధరను ఇరవై అయిదు శాతం మాత్రమే పెంచుతున్నాము.

తదనుగుణంగా సబ్‌స్క్రిప్షన్ రేట్లను స్వల్పంగా సవరిస్తున్నాము. విదేశీ సబ్‌స్క్రిప్షన్ రేట్లను కొత్త పోస్టల్ రేట్లను దృష్టిలో ఉంచుకొని సవరిస్తున్నాము.

**విడి ప్రతి వెల : రు. 25/- US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

12 సంచికలకు :: రు. 270 మాత్రమే!
(రు. 30 ఆదా!)

24 సంచికలకు :: రు. 510 మాత్రమే!
(రు. 90 ఆదా!)

36 సంచికలకు :: రు. 765 మాత్రమే!
(రు. 135 ఆదా!)

48 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)

60 సంచికలకు :: రు. 1275 మాత్రమే!
(రు. 225 ఆదా!)

100 సంచికలకు :: రు. 2100 మాత్రమే!
(రు. 400 ఆదా!)

జీవిత చందా : రు. 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

**గమనిక :**

- ప్రస్తుత స్వదేశీ చందాదారుల కాలపరిమితిలో మార్పు ఉండదు. చందా పొడిగించుకునేటప్పుడు కొత్త రేట్లు వర్తిస్తాయి.
- ప్రస్తుత విదేశీ చందాదారుల కాలపరిమితి పెరిగిన ఫారిన్ పోస్టల్ రేట్ల ప్రకారం సవరించబడ్డాయి.
- సవరించిన రేట్లు జనవరి 2009 నుండి అమల్లోకి వస్తాయి.
- ఇక మీదట కొత్త చందాదారులు / పొడిగింపు చందాదారులు జనవరి 2009 సంచిక నుండి ప్రచురింపబడే చందా కూపన్లను మాత్రమే పూర్తిచేసి పంపాలి. పాత సంచికల లోనివి వాడరాదు.

రచనాభిమానులందరూ ఈ స్వల్పభారాన్ని భరించి ఎప్పటిలా తమ సహకారాన్ని అందించగలరని ఆశిస్తున్నాము.

– సంపాదకుడు




సంపుటి : 8
సంచిక : 9
డిసెంబరు : 2008


# రచన

ఇంటింటిపత్రిక


193

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : ముస్తాబు      చిత్రకారుడు : ఐ.జె.సన్యాసిరావు

చిరునామా :1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500 044. ఫోన్ : (ఆ) : 2707 1500 (ఇ) : 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com   www.rachana.net*



సంపాదకీయం..... 5


## కథలు


అర్ధాంగి అలుక - యద్దనపూడి సులోచనారాణి 19

కథాప్రహేళిక కథ ::

నీడ - నిజం - డా॥ ఎమ్.సుగుణారావు 28

జీవన వేదిక - విజయలక్ష్మి 33

చెత్త కథ - పొత్తూరి విజయలక్ష్మి 39

అనువాద కథ :: పరిశుద్ధుడు 54

ఆంగ్లమూలం : ఫ్రాంక్ హారిస్

స్వేచ్ఛానువాదం : సిహెచ్.శ్రీనివాసమూర్తి

కథాపీఠం కథలు ::

అల్పపీడనం - దాసరి రామచంద్రరావు 60

గూటికి చేరిన పక్షులు- శ్రీమతి కొఠారి వాణీచలపతిరావు 68

సశేషం - కండ్లకుంట శరత్‌చంద్ర 76

కీలెరిగి వాత - పి. కృపాకర్ 84


## శీర్షికలు


ఉత్తర రచన 6

పజిలింగ్ పజిల్ :: నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8

సాహితీ వైద్యం - వసుంధర 44

రచనా సమీక్ష 93


## సీరియల్ రచనలు


మెలికల మరులు - ఎలక్ట్రాన్ 12

రాణీగారి కథలు - సలీం 89

అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 96


## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలో.....

**అనగనగా ఒక మంచికథ : 4వ మజిలీ :: శ్రీసుభా**

**కథకులు:: సుగుణ; పసుపులేటి తాతారావు; కె.సుబ్బారావు; కేశవరావు; బి.విజయ; గిడుగు రాజేశ్వరరావు తదితరులు**

సలహాదార్లు
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



మార్కెటింగ్
పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041
సంపాదకుడు
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
అసోసియేట్ ఎడిటర్
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**1968**లో జ్యోతి మాసపత్రికలో మా చిన్ని కథ "చీర కట్టు చూడు" ప్రచురింపబడింది.

ఓ శనివారం మధ్యాహ్నం ఇద్దరు నేను చిరుద్యోగిగా పన్జేస్తున్న మింట్ కాంపౌండ్‌లోని ఆఫీసు కొచ్చేరు – ఆ కథని ఇష్టపడి. వాళ్ళిద్దరూ శ్రీసుభా, పి.యస్.నారాయణలు. ఇద్దరూ ఐ.డి.పి.ఎల్.లో పన్జేసేవారు. అప్పటికే ఆ ఇద్దరూ మంచి కథకులుగా పేరు తెచ్చుకున్నారు. అదే తొలిసారి మా పరిచయం. ఆ తర్వాతి కాలంలో ఆత్మీయమిత్రులయ్యేరు.

ఆ రోజుల్లో (ఫిబ్రవరి,1963) లబ్ధప్రతిష్ఠుల సంపాదకత్వంలో ప్రారంభించబడిన 'జ్యోతి' మాసపత్రిక తొలి సంచిక హాట్ కేకుల్లా అమ్ముడయి పోయేయి. 'జ్యోతి'లో కథ పడ్డం అంటే మా గొప్ప గొప్పగా ఉండేది కథకులందరికీ. మలి సంచిక (మార్చి,1963)లో శ్రీసుభా కథ "నాలుగో మజిలీ" (4వ మజిలీ ) ప్రచురింపబడింది. అదీ అతని స్థాయి. చాలా చాలా మంచి కథ – నాకూ బాగా యిష్టమైన కథ!



అరవయ్యవ దశకంలో శ్రీసుభా

చాలాసార్లు అతన్తో ఈ కథ ప్రస్తావనతెచ్చి మరో మజిలీ కథ రాయమని అడగడం ఓ అలవాటైపోయింది. మరో మజిలీ కథ అయితే రాయలేదు గానీ. చాలా మంచి కథలు చాలానే రాసేడు శ్రీసుభా. ఆనాటి మంచి కథకుల జాబితాలో శ్రీసుభా పేరు తప్పనిసరిగా ఉండేది.

మహా మంచిమనిషి. సాధుస్వభావి. ఒకరిని నొప్పించే తత్వం ఉన్నవాడు కాదు. మిత్రులంటే చాలా అభిమానం. మృదుభాషి. నలభై ఏళ్ళ తర్వాత కూడా అతనిలో ఆ లక్షణాలు మూర్తీభవించి ఉండడం ఆశ్చర్యకరం!

'రచన' ప్రారంభం నుంచీ అడపాదడపా, రాసినప్పుడల్లా, కథలు పంపిస్తూ ఉండేవాడు శ్రీసుభా. సహజంగానే అవి పాఠకుల మన్ననలు పొందేయి. శ్రీసుభా రాసిన చిట్టచివరి అముద్రిత కథను త్వరలో ప్రచురించగలం.

కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడ్తూ నిన్న (23.11.2008) రాత్రి, మానవ జీవితంలోని నాలుగు మజిలీలను పూర్తి చేసుకుని, ఐదో మజిలీ వెతుక్కుంటూ వెళ్ళిపోయేడు. ఈ విషాదవార్తను పి.యస్.నారాయణ ఈరోజు ఉదయమే చెప్పేరు. మరో మంచిమిత్రుడు మా మిత్రబృందానికి దూరమయ్యేడు.

శ్రీసుభా దివ్యస్మృతికి ఈ సంచికను అంకితం చేస్తూ....

**193**

24.11.2008

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



**'రచన'** నవంబరు 2008 సంచిక బావుంది. ప్రకృతి - జయంతి పాపారావు, ఒక్కడు చాలు - ఆకునూరి మురళీకృష్ణ, సముద్రం - జయంత్ కాయ్కిణి కథలు ఆనందింపజేశాయి.

*- కె. రామమోహనరాయ్ (గుంటూరు)*

అక్టోబరు 'రచన'లోని యద్దనపూడి సులోచనారాణిగారి తొలికథ 'చిత్రనళినీయం' సింప్లీ సూపర్బ్. రచయిత్రి తనదైన బాణీ మొదటి నుంచే తెలుస్తూంది. 50, 60 దశకాల్లో అప్పటి సమాజం ఎలా వుండేదో బాగా వ్రాసేరు. ఆ రోజుల్లో కలం స్నేహితులు బాగా వుండేవారు. వుత్తరాలు వ్రాస్తే వచ్చే అనుభూతి ఈనాటి కంప్యూటర్లు, ఎస్.ఎం.ఎస్.లలో వుండదు. ఇప్పుడు ప్రపంచం అంతా ఒక్క 'క్లిక్'తో మన ముందు కొస్తోంది. ఆనాడు వుత్తరాలు కోసం పోస్టు మేన్ కోసం ఎదురు చూసి, అది అందగానే వుండే థ్రిల్లు మాటల కందనిది.

*- కె. రమణమ్మ (విశాఖపట్నం)*

నా కథ 'చివరకు మిగిలేది' పురస్కారం తాలూకు బహుమతి మొత్తం, జ్ఞాపి పంపినందుకు కృతజ్ఞతలు. కథాపీఠం పురస్కారం పొందడం, జ్ఞాపికను అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. 'రచన'లో కథ ప్రచురింపబడడం గర్వకారణం కదా!

సాహిత్యాభిమానుల ప్రశంసలందు కుంటున్న 'రచన'కు అభినందనలు.

*- తంగిరాల మీరా సుబ్రహ్మణ్యం (కర్నూలు)*

మీరు పంపిన 1,116/- రూపాయల చెక్, ఓ చక్కటి జ్ఞాపిక అందింది. చాలా గర్వంగా ఉంది. అందుకు నేను మిమ్మల్ని, ముఖ్యంగా, నా కథని ఎంపిక చేసిన నిర్ణేతలకు, పురస్కారం ప్రదానం చేసిన 'కవి మిత్రులు' వి.వి.సత్యప్రసాద్‌గారికి, మీ పత్రికాముఖంగా, హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

*- గంటి భానుమతి (హైదరాబాద్)*

నమస్తే. మీరు పంపించిన ఈ నెల 'రచన' పత్రిక అందింది. ప్రచురింపబడిన నా కథ (పుడమి పులకించింది)ని కథాపీఠం అవార్డుగా మీరు పంపించిన చెక్కు (రూ. 1146/-), జ్ఞాపిక కూడా అందాయి. 'రచన' లాంటి సాహిత్య మాసపత్రికలో నా కథ ప్రచురింపబడడమే నాకెంతో సంతోషం కలిగించే విషయం. ఆపైన కథాపీఠం అవార్డును కూడా అందుకోగలగడంతో ఆ సంతోషం రెట్టింపయింది. ఈ అవకాశం కలిగించినందుకు మీకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

తమ తండ్రిగారి పేరు మీదుగా ఈ పురస్కారాన్ని అందజేసిన రచయిత్రి ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మిగారికీ నా ధన్యవాదాల్ని తెలియజేయమని కోరుతున్నాను.

*- గోగినేటి మణి (విశాఖపట్నం)*

అక్టోబరు సంచికలోని ఆత్మకూరు భారతిగారు వ్రాసిన "ఉప్పెనకు వంతెన లేదే!" కథను నేను మెచ్చాను. ఎందుకంటే నరసిమ్మ,సెంద్రి దంపతుల ముగ్గురు పిల్లలూ సముద్రంలో తుపానుకు కొట్టుకొని పోయాక, సెంద్రి బిడ్డల కోసం పడే ఆరాటం ఆమె తల్లి మనసుకు నిదర్శనం. అందుకే ఆమె పేపరులోని ప్రకటన కాగితాన్ని నరసిమ్మకి ఇచ్చి తిరిగి ఆపరేషను చేయించుకొంటే పిల్లలు పుడతారని టీచరమ్మ చెప్పిన విషయం చెప్తుంది. అప్పుడు నరసిమ్మ పాక ముందున్న రెండున్నరేళ్ళ రవణను చూపించి వాడి తల్లిదండ్రులు సముద్రంలో కొట్టుకు పోయాక, వాడు ఒంటరివాడైపోయాడు వాడ్ని పెంచుకోమని పెద్దమనసుతో చెప్పాడు. అలా చెప్పాక సెంద్రి ఆలోచనలో పడుతుంది. రవణ కంచంలో అన్నం కుక్క కతికేసి పోయిన అలికిడికి సెంద్రి, రవణ వైపు తేరిపార చూచి రవణ తల్లిదండ్రులు బతికి వున్నప్పుడు, రవణని ఉన్నంతలో బాగానే చూచుకొనే వారని గుర్తుకువచ్చి, విశాల హృదయంతో రవణను పెంచుకోవడానికి నిర్ణయించుకొంటుంది. నరసిమ్మ, సెంద్రి దంపతులు పేదవారైనప్పటికీ ఉన్నతమైన ఆలోచనతో రవణను పెంచుకోవడం చాలా బాగా వ్యక్తపరిచారు. కథ చిన్నదైనా చాలా ఆదర్శవంతంగా, స్పష్టంగా తెలిపిన రచయిత్రికి మరియు ఇంత మంచి కథను ప్రచురించిన మీకు ధన్యవాదాలు.

*- కె.వి.ప్రసాద్ (రిషీకేష్)*

❖

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. ఇటీవలే 'గుడి' నవలను, నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనగనగా ఒక మంచి కథ; అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. నవంబర్, 2008 'రచన'లో ప్రచురింపబడిన -* **ప్రకృతి : జయంతి పాపారావు; కథో(ర)పనిషత్తు : పెద్దాడ వెంకటేశ్వర్లు** *కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.* - సంపాదకుడు

# రెండవ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు

## (Second World Telugu Literary Symposium)

**జనవరి 29-30, 2009 (గురువారం, శుక్రవారం)**

ఉదయం 8 నుండి సాయంత్రం 8 వరకు

## Indian Ambassador Auditorium, Muscat

**తెలుగు కళా సమితి (మస్కట్)** వారి నిర్వహణలో, **వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా** వారి ఆధ్వర్యంలో **రెండవ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు** రాబోయే జనవరి 29-30, 2009 తారీకులలో (గురువారం, శుక్రవారం) ఒమాన్ దేశంలోని మస్కట్ మహానగరంలో జరగబోతోంది. తెలుగు సాహిత్యం, భాషపై మమకారం ఉన్నవారందరూ ఈ మహాసభలకి ఆహ్వానితులే!

డిశంబర్ 31, 2006-జనవరి 1, 2007 తారీకులలో జరిగిన మొట్టమొదటి ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు అత్యంత దిగ్విజయంగా జరిగిన సంగతి అందరికీ తెలిసినదే. మన మాతృభాషకి ఆదరణ తగ్గిపోతున్నదనే భావన ప్రబలంగా ఉన్న ఈనాటి నేపధ్యంలో మధ్యధరాప్రాంతంలోని మస్కట్ మహా నగరంలో జరుగుతున్న ఈ **రెండవ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు** ఎంతో ప్రాముఖ్యం సంతరించుకుంటుంది అనేది నిస్సందేహం. మన మాతృదేశం నుంచి అనేక మందినీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సాహిత్యాభిమానులనీ, రచయితలనీ, పండితులనీ ఈ మహాసభలకి ప్రత్యేక అతిధులుగా ఆహ్వానిస్తున్నాం.

### సదస్సు ప్రధానోద్దేశ్యాలు :

- ప్రపంచంలో అన్ని దేశాలలో ఉన్న తెలుగు రచయితలు, కవులు, పండితులు, భాషాభిమానులూ, మొదలైనవారు కలుసుకుని తెలుగు భాష, సాహిత్య విషయాలపై ఉపయోగకరమైన చర్చలు జరిపే అవకాశం కల్పించడం.
- తెలుగు భాష, సాహిత్యాల విశిష్టతని స్పష్టీకరించడం, ఇతరులకి తెలియపరచి తెలుగు భాషకి ప్రపంచ స్థాయిలో తగిన గుర్తింపు తేవడం.
- అర్హులైన రచయితలకీ, సాహితీవేత్తలకీ తమ రచనలను, సాహిత్యపరమైన అభిప్రాయాలను, పాండిత్యాన్ని సభాముఖంగా అందరితోనూ పంచుకునే అవకాశం కలిగించడం.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు సాహిత్యాభిమానులని, రచయితలని ఒకే వేదికపై చేర్చే ప్రతిష్ఠాత్మకమైన ఈ **రెండవ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో** ఉత్సాహంగా పాల్గొని ఆనందించమని అర్థిస్తున్నాం. సమీప ప్రాంతాలలో ఉన్న కువైట్, దుబై, యెమెన్ మొదలైన దేశాలే కాక, సుదూర ప్రాంతాలలోని ఉత్తర అమెరికా, ఇంగ్లండ్ లాంటి సుదూర దేశాలలో నివసిస్తున్న తెలుగు రచయితలు, భాషాభిమానుల నుండి ఇప్పటికే మంచి స్పందన లభిస్తోంది అని తెలియపరచడానికి చాలా సంతోషిస్తున్నాం.

**రచయితలకు, వక్తలకు విన్నపం :** ప్రతీ రోజూ ఉదయం 8 నుంచి సాయంత్రం 8 గంటల దాకా జరిగే ఈ రెండు రోజుల సమావేశాలలో **నవరత్నాల వేదికలు** అనే మకుటంతో తొమ్మిది సాహిత్యపరమైన వేదికలు (ప్రాచీనాల పగడాలు, విదేశాలలో వజ్రాలు, ఆధునిక కవితా వైఢూర్యాలు, నవలా సాహిత్యపు కెంపులు, భక్తిసాహిత్యంలో ఆణిముత్యాలు, నాటికలలో నీలాలు, సినిమా సాహిత్యంలో పుష్యరాగాలు, సాహిత్యంలో స్త్రీ పాత్రల మరకతాలు, అవధాన గోమేధికాలు). పైన సూచించిన వేదికలలో అంశాలపై గాని, ఇతర సాహిత్యపరమైన విషయాలపై గాని ప్రసంగించదల్చుకున్న వారు **డిశంబర్ 15, 2008** లోపుగా మమ్మల్ని సంప్రదించండి.

*ఈ సదస్సు సందర్భంగా ఒక ప్రత్యేక సావనీర్ ప్రచురించబడుతుంది. అందులో ప్రచురణకు తెలుగు భాషను ప్రపంచ భాషగా ఉన్న గుర్తింపును పెంపొందించడానికి ఏం చెయ్యాలి అనే అంశంపై వ్యాసాలు కోరుతున్నాం.*

***For more information please contact :*** Hospitality and Visa issues : S. Rangiah (President, Telugu Kala Samithi, Muscat), rangaiah61@yahoo.com , Sadassu, Souvenir & Organization : Ram Dhanvantari (Muscat), Convenor, ram.dhanvantari@gacworld.com, Phone: 968 993 24210. ; Sadassu Participation & Content : Vanguri Foundation of America (USA) : Chitten Raju Vanguri (Houston, Texas), E-mail: vangurifoundation@yahoo.com (or) Ram Dhanvanatri (Convenor).

***India Liaison :* Vanguri Foundation of America** *(Hyderabad) :*
Vamsee Ramaraju, Phone: 98490 23852, E-mail: ramarajuvamsee@yahoo.co.in (or)
*'Rachana'* Sai, Phone: 40-27071500, E-mail : rachanapatrika@gmail.com

## సాహితీ వైద్యం

నిర్వహణ: వసుంధర



## ముందుమాట

రామం తాతగారు మహా కవి, పండితుడు. రామం తండ్రి మహాకవి. రామం గొప్ప రచయితగా తెలుగు నాట ప్రసిద్ధికెక్కాడు కానీ తండ్రి తాతల కావ్యాల గురించి అతడికి బొత్తిగా తెలియదు.

రామానికి ముగ్గురన్నలు, ముగ్గురక్కలు, ముగ్గురు తమ్ముళ్ళు, ముగ్గురు చెల్లెళ్ళు. రామం కథలు వ్రాస్తాడని వాళ్ళంతా గొప్పగా చెప్పుకుంటారు కానీ అతడేం వ్రాసాడో, వ్రాస్తాడో - వాళ్ళలో ఒక్కరికీ తెలియదు.

రామానికో కొడుకు, కూతురు. వాళ్ళిద్దరూ చిన్నప్పట్నించీ ఇంగ్లీషు మీడియంలో చదివి, సెకండు లాంగ్వేజిగా తెలుగు తప్ప మరేదైనా భాషని ఎన్నుకున్నారు. పెరిగింది తెలుగునాటనే ఐనా - జాతీయ భాష హిందీ అనర్గళంగా మాట్లాడగలిగే, అవలీలగా అవగాహన చేసుకునే - దేశభక్తి వారిది. ఐనా అమెరికాలో స్థిరపడ్డారు. ఒకరు అమెరికన్ సిటిజన్. ఒకరు ప్రస్తుతానికి గ్రీన్‌కార్డు హోల్డరై త్వరలో అమెరికన్ సిటిజన్ కానున్నారు. అక్కడి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాషాభిమానం ప్రదర్శించాలన్న ఆరాటంతో - అప్పుడప్పుడు తెలుగు పాట పాడాల్సొస్తే- పాట వ్రాతప్రతి హిందీలోనో, ఇంగ్లీషులోనో ఉంటుంది.

రామానికిద్దరు మనవలు, ఓ మనవరాలు. ముగ్గురూ పుట్టుకతోనే అమెరికన్ సిటిజన్స్ . వాళ్ళకి తాము తెలుగువాళ్ళమనీ, తెలుగు తమ పూర్వీకుల భాష అనీ తెలుసు. తెలుగు మాత్రం విని ఎరుగరు. రామం కూడా వాళ్ళతో ఇంగ్లీషులో మాట్లాడతాడు. వాళ్ళతో మాట్లాడ్డంకోసం రామం భార్య స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్ చేసింది.

వయసు మీదపడుతుంటే చిత్తుప్రతికి మేలుప్రతి వ్రాయడం ఇబ్బందిగా ఉన్న తరుణంలో రామం కంప్యూటరు సాఫ్ట్‌వేర్‌ని ఆశ్రయించాడు. ఇంగ్లీషులోనే తప్ప తెలుగులో టైపు చేయడం రాని అతడు - తెలుగు పదాలకి ఆంగ్ల వర్ణక్రమం ఇవ్వగల సామర్థ్యం అలవర్చుకోవడంతో - ఆ సమస్య పరిష్కారమైంది.

క్రమంగా తెలుగు భాషకి ప్రాధాన్యం తగ్గిపోతోందని రామం తరచుగా తనవారందరివద్దా బాధపడతాడు. అందరూ అతడి భాషాభిమానాన్ని మెచ్చుకుని ఓదార్చుతారు. సినీ నటుడి రాజకీయరంగ ప్రవేశానికో, నెహ్రూ వారసుల సంక్షేమానికో, రాజకీయలబ్దికోసం కులమతప్రాంతీయ విద్వేషాలని రెచ్చగొట్టే నేతల భాష్యాలకో- స్పందించినట్లు - తనవారెవ్వరూ భాష కోసం స్పందించరని రామం ఆవేదన.

అలాంటి రామానికి- తెలుగుకి ప్రాచీన భాష హోదా లభించిందని తెలియగానే - మనసు, తనువు పులకరించడంలో ఆశ్చర్యమేముంది? కానీ తన సంతోషాన్ని అతడు తనవారందరితోనూ పంచుకోబోతే - వాళ్ళందరూ "తెలుగుకి మేమెప్పుడో ప్రాచీన భాష హోదా ఇచ్చేసాంకదా - నీకు అప్పుడులేని సంతోషం ఇప్పుడెలా కలిగింది?" అంటూ అమితాశ్చర్యానికి గురయ్యారు.

రామం ఇప్పుడు తెలుగుకి సంబంధించి - నిన్న -నేడు -రేపుల విశ్లేషణలో ఉన్నాడు.

- *వసుంధర*

## కథా కమామీషూ

పిల్లలకి రాజకీయ పరిజ్ఞానం అవసరం. అలాగని రాజకీయాల్ని యధాతథంగా వివరిస్తే పిల్లల మనసులు కలుషితమయ్యే ప్రమాదముంది. అందుకే కథలు. వాటికోసం పిల్లల్ని ఆకర్షించే పాత్రలు, సంఘటనలు సృష్టించాలి. ఆకట్టుకునే కథనం కావాలి. మెదడుకి పదునుపెట్టే ఆలోచన, అలరించే చమత్కారం జతపడాలి. కథ విన్నాక తెలియనివారికి ఇతరులతో పంచుకోవాలనిపించాలి. తెలిసినవారు సమకాలీన రాజకీయాలతో అన్వయించుకోగలగాలి. ఉదాహరణకి ముళ్ళపూడి వెంకటరమణ 'రాజకీయ బేతాళ పంచవింశతిక'. పిల్లలకి ఉద్దేశించకపోయినా - ఆ గొప్ప వ్యంగ్యరచనలో- రాజకీయాల్ని పిల్లల కథలుగా మలిచే ప్రక్రియకి ఎన్నో కిటుకులు లభిస్తాయి. కొద్ది మార్పులతో అద్భుత బాలసాహిత్యంగా మారే అవకాశమున్న ఆ ఉద్గ్రంథం నుంచి మచ్చుకి ఓ కథ:

**ప్రజాద్రోహి కథ :** చౌదరి ఎన్నికల్లో నెగ్గేక ప్రజలకి ముఖం చాటేసాడు. పబ్లిగ్గా అవినీతికి పాల్పడ్డాడు. దాంతో ఆయన పార్టీ ఇంద్రుడికోపమొచ్చి కొన్నాళ్ళు ప్రజలమధ్యకి వెళ్ళి వనవాసం చెయ్యమని శపించాడు. వచ్చే ఎన్నికల్లో తనకిక పార్టీ టికెట్టు దొరకదని తెలిసిన చౌదరి - స్వతంత్రుడిగా పోటీచేసి నెగ్గి మంత్రినౌతానని శపథంచేసి - పార్టీ ఇంద్రుడి మీద పంతమున్న పెద్దరెడ్డిని శరణు కోరాడు. నెగ్గడానికి ఎంత డబ్బైనా ఖర్చు పెట్టాలనుకున్నాడు కానీ ప్రజలకాయనంటే బొత్తిగా ఇష్టం లేదు. అందుకని ఆయన మీద పోటీకి దిగిన వాళ్ళిద్దరికీ డబ్బిచ్చి నామినేషన్స్ విత్‌డ్రా చేయించమన్నాడు రెడ్డి. ఆ ఉపాయం ఫలించి చౌదరి నెగ్గాడు. ఆయనంటే ఇష్టమున్న పేపర్లు ఏకగ్రీవంగా నెగ్గాడన్నాయి. లేనివి పోటీలేకుండా నెగ్గాడన్నాయి. తమకిష్టంలేని వ్యక్తి తమకి ప్రతినిధి అయ్యాడని ప్రజలు నిర్ఘాంతపోయారు. ప్రజాద్రోహి చౌదరి కాదనీ, డబ్బు తీసుకుని నామినేషన్ విత్‌డ్రా చేసుకున్నవారే ప్రజాద్రోహులనీ బేతాళుడి నిర్ణయం.

గతంలో ఆంధ్రపత్రిక వారపత్రికలో 'ముగ్గురు మూర్ఖులు' పేరిట ఓ శీర్షికని నిర్వహించేవారు మహేష్ అనే గొప్ప రచయిత. అపూర్వమనిపించే ఆ హాస్య వ్యంగ్య రచనల్లో పిల్లల కథలుగా రాణించగలిగే పెద్దల కథలెన్నో ఉన్నాయి. మచ్చుకిక్కడ ఓ కథ.

**లక్ష్మణుడి వరం :** రాముడు వనవాసం ముగించుకుని వచ్చి తిరిగి అయోధ్యకి రాజయ్యాడు. అప్పుడు హనుమంతుడికి లభించిన కీర్తిప్రతిష్ఠలకి మిగతా వానరులంతా, "హనుమంతుడితో సమంగా మేమూ యుద్ధం చేసాం. విజయాలు సాధించాం.

ఆయనకంత పేరేమిటి? మేమిలా అనామకులిగా మిగిలిపోవడ మేమిటి?" అని అసూయతో విచారగ్రస్థులయ్యారు. అప్పుడు లక్ష్మణుడు వారిని చేరదీసి, "హనుమంతుడికీ మీకూ భేదముంది. ఆయన గొప్ప సంగీత విద్వాంసుడు. మహా పండితుడు. గర్వాతిశయంలేని మహా భక్తుడు. ఆయనకి రాని విద్యలేదు. అన్నీ కాకపోయినా ఆయనకొచ్చిన వాటిలో కొన్నైనా మీరూ అభ్యసించి కృషి, సాధనలతో ప్రతిభావంతులు కండి. మీకూ ఆయనంతటి పేరొచ్చేలా చేస్తాను" అన్నాడు. కానీ వానరులు కొన్నింటి మాట అటుంచి ఒక్క కళని కూడా అభ్యసించడం తమ వల్లకాదన్నారు. రామరావణ యుద్ధంలో తమకి ఎంతగానో సాయపడిన ఆ వానరుల కోరికని ఉపేక్షించలేక, "ఐతే మీరు కలియుగందాకా వేచి ఉండాలి. అప్పుడు మీరు భూలోకంలో భారతదేశంలో సినీనటులు, రాజకీయవాదులుగా పుడతారు. మీకు ఏ కళలోనూ, విద్యలోనూ ప్రవేశం లేకపోయినా - సకల శాస్త్రాలూ, కళలూ, కావ్యాలూ గురించి మాట్లాడొచ్చు. మీరేం మాట్లాడినా దానికెంతో ప్రాచుర్యం లభిస్తుంది" అని వరమిచ్చాడు లక్ష్మణుడు.

ఇదే తరహాలో కవనశర్మ 'అమెరికా మజిలీ కథలు', లేళ్ళపల్లి వేంకట లక్ష్మీనారాయణ 'ఉద్యోగపర్వాలు', సితార పత్రికలో వచ్చిన యర్రంశెట్టి శాయి సినిమా కథలు, మా 'పెళ్ళయ్యాక చూడు' - వగైరా పుస్తకాల్లో పిల్లల కథలుగా మలచడానికి అనువైన పెద్దల కథలు కనబడతాయి. ఇక నేరుగా పిల్లల కథలకే వస్తే - మార్క్సిజాన్ని కూడా కలిపి సమకాలీన రాజకీయ కథాంశాల్ని ఎంచుకున్న మా కథలు - చందమామతో సహా ఎన్నో పిల్లల పత్రికల్లో వచ్చాయి. నాస్తిక ప్రభువు, సీతన్న మధ్యవర్తిత్వం, భాషల పుట్టుక, బుజ్జి మేక, రాజుగారి బావమరిది, రాజప్రతినిధి గుఱ్ఱాలు, రాజుగారి సలహాదారు, రాజుగారబ్బాయి, రాజుగారి పోటీలు - వగైరాలనిక్కడ పేరుకి మాత్రమే ప్రస్తావిస్తున్నాం. వివరాలకి మా వెబ్‌సైట్ సందర్శించి తమ ప్రశ్నలు, వ్యాఖ్యలు పొందుపర్చగలరు. పాఠకుల అవగాహన కోసం 'బొమ్మరిల్లు' ప్రచురించిన రెండు కథలనిక్కడ క్లుప్తంగా పరిచయం చేస్తున్నాం.

**సానుభూతి మహారాజు :** చంద్రసేనుడనే రాజుకి పరిపాలనపట్ల శ్రద్ధ లేదు. పైగా తనెంతో కష్టపడిపోతున్నట్లు సానుభూతి చూపేవారిని కానుకలతో సత్కరిస్తాడు. అలా దేశమంతా ఆయన పట్ల సానుభూతి చూపేవారితో నిండిపోయింది. ఇదే అదనని పొరుగు రాజులు ఆయన దేశంపై దడయాత్రకి సన్నాహాలు మొదలెట్టారు. రాజు కళ్ళు తెరిపించడానికి- మంత్రి ఆయన్ని నగర సంచారానికి తీసుకెళ్ళాడు. అక్కడ వాళ్ళు - ముందు రోజు తగిలిన దెబ్బకి - ఆ రోజు ఏడుస్తున్న ఒకణ్ణి చూసారు. అంతా రాజుకి సానుభూతి చూపడంలో నిమగ్నులై తనని పట్టించు కోకపోవడంవల్ల- నొప్పి తగ్గిపోయినా ఇంకా ఏడుస్తున్నానన్నా డతడు. మరొకడు నిక్షేపంలా ఉన్న తన ఇంటికి మంట పెట్టబోతూ - ఇల్లు పోతేనేం - సానుభూతి లభిస్తుంది కదా అన్నాడు. ఇంకొకడు - సానుభూతి జబ్బు పట్టుకుని దేశక్షేమం పట్టించుకోని రాజుని

## ముఖ్యగమనిక

'సాహితీవైద్యం'కి సంబంధించి ఉత్తరాలు, కథలు మొ॥ వాటిని పంపవలసిన చిరునామా :

వసుంధర, శ్రీ వాణి గిరిజా నిలయం, 63 సాకేత్,
ఫేజ్-1, కాప్రా, ఇసిఐఎల్ పోస్ట్,
హైదరాబాద్ - 500 062.
ఫోన్ : 040 - 27144697
e-mail: vasumdhara@gmail.com

చంపడానికి కత్తి నూరుతున్నాడు. ఆయన్ని చంపడం ప్రజలకి మేలనీ, తర్వాత తనకి ఉరిశిక్ష పడినా - ప్రజల సానుభూతి లభిస్తుందనీ అతడి నమ్మకం. అప్పుడు రాజుకి జ్ఞానోదయమై ఆయనలో మంత్రి ఆశించిన మార్పు వచ్చింది.

పదవిలో ఉన్నప్పుడు భట్రాజులకి ప్రాధాన్యమిచ్చి బాధ్యతల్ని నిర్లక్ష్యం చేసేవారికి హెచ్చరిక ఈ కథ. చదివినప్పుడు ప్రభావితం చేయడమే కాక చదివేక కలకాలం గుర్తుండిపోగలదు. బొమ్మరిల్లు (సెప్టెంబరు 1997) మాసపత్రికలో వచ్చిన ఈ కథా రచయిత్రి బులుసు పద్మావతి.

**ఆస్థాన పరీక్షకుడు :** కుబేరదేశపు ఖజానాకి ఆదాయం ఎక్కువే. కానీ ఆ వ్యవహారాలు చూసే సిబ్బంది అంతకంటే ఎక్కువ. కారణం లంచం తీసుకుని ఉద్యోగాలిచ్చే కోశాధికారి న్యాయపాలుడు. అది తెలిసిన మంత్రి ఆ విషయమై రాజుకి నేరుగా ఫిర్యాదు చేయలేక - రాజు కొలువులో చేరిన వారి సామర్థ్యాన్ని పరీక్షించే నిమిత్తం ఆస్థాన పరీక్షకుణ్ణొకణ్ణి నియమించమని రాజుని కోరాడు. రాజు నియమించిన పరీక్షకుడు రెండు రెళ్ళెంతని అడిగితే - న్యాయపాలుడి సిబ్బంది ఇరవైమందిలోనూ పన్నెండుమంది చెప్పలేకపోయారు. ఆస్థాన పండితుడు, సైన్యాధిపతి, దుర్గ రక్షకుడు వగైరాల సిబ్బందుల్లో అందరూ సులభంగా ఆ ప్రశ్నకి జవాబు చెప్ప గలిగారు. రాజు న్యాయపాలుణ్ణి సంజాయిషీ అడిగితే, 'పరీక్షకుడు అందరికీ ఒకే ప్రశ్న వేసాడు. ముందు నా సిబ్బందిని పరీక్షించడంవల్ల మిగతా వారి సిబ్బందులకి - పరీక్షకుడి ప్రశ్న ముందుగా తెలిసిపోయి సిద్ధంగా ఉన్నారు' అని బదులిచ్చాడు. మిగతా సిబ్బందిని వేరే ప్రశ్న వేయొచ్చుగా అని రాజు పరీక్షకుణ్ణి నిలదీసాడు. కానీ జవాబు తెలిసిన ప్రశ్న అదొక్కటే ఆయనకి. రాణిగారి సిఫారసుమీద ఆయనకి పరీక్షకుడి ఉద్యోగం లభించింది.

మన దేశంలో వివిధరంగాల్లో సామర్థ్యానికి కాక సిఫారసుకి ప్రాధాన్యమివ్వడాన్ని - బాలల మనసుకి హత్తుకునే చమత్కారంలో ఇమిడ్చిన కథ ఇది. బొమ్మరిల్లు (జూన్ 1982)లో వచ్చిన ఈ

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# పరిశుద్ధుడు ◆ (టాల్‌స్టాయ్ ననుసరించి)

కౌంట్ స్ట్రోజనాఫ్ పెద్దకుమారుడు పాల్, ముప్పయి రెండు సంవత్సరాలకే బిషప్‌గా నియమించబడ్డాడు. గ్రీకు చర్చిలోని మతాధికారుల్లో అతను అతి చిన్నవాడయినా, అతని కప్పగించబడిన పరగణాలు చాలా పెద్దవి, విశాలమైనవి. కాస్పియన్ సముద్ర తీరంలో మైళ్ళ కొలదీ విస్తరించిన ప్రాంతానికి అతను మతాధిపతి. అతను చిన్నవాడుగా ఉన్న సమయంలోనే తన మృదుస్వభావంతో, కార్యదక్షతతో ప్రజలను అమితంగా ఆకర్షించాడు. అతని మీద ప్రజలు చూపిన ఆదరాభిమానాలు అతని నిబద్ధతను, పట్టుదలను మరీ పెంచాయి.

బిషప్‌గా నియామకం జరిగిన వెంటనే తన పరిధిలోగల ప్రదేశాలన్నీ తిరిగి, ప్రజావసరాలను స్వయంగా తెలుసుకోవాలనే కోరికతో అతను యాత్రలకు బయలుదేరారు. తన వెంట అనుభవం గల యిద్దరు పూజారులను కూడా తీసుకువెళ్ళారు. వారి అనుభవం తనకు అక్కరకొస్తుందనుకున్నారు. కాని యాత్రా సమయాల్లో జరిగిన కొన్ని అనుభవాల మూలంగా, వాళ్ళు యిద్దరూ సెక్రటరీలుగానో, తను మరిచిపోకుండా ఉండాల్సిన విషయాలు జ్ఞప్తికి తెచ్చే వాళ్ళుగానో తప్ప ఎందుకూ పనికి రారని ఆయనకు అర్థమైంది. వాళ్ళు తన తపనను, కుతూహలాన్ని ఏ మాత్రం అర్థం చేసుకునేలా లేరు. ఏసుక్రీస్తు జీవితాన్ని తన ఆదర్శంగా మల్చుకున్న వాడు తను. తన యాత్రలో ఎదుర్కొనే అలసటను, బాధను తన ఆశయం వెలుగులో మరిచిపోయేవాడు. కాని ఆ పూజారులిరువురూ అతను పడే తపన బిషప్పులకు తగదనీ, అంతగా శ్రమించటం మంచిది కాదనీ, తన అంతస్తుకు తగినది కాదనీ భావించారు. సులభంగా, సునాయాసంగా కేవలం పెత్తనంతోనే సర్దిపుచ్చుకోవాలని కూడా సూచించారు. మొదట పని అంటే నిరాసక్తత చూపించారు. బిషప్ తన కర్తవ్యనిర్వహణలో తన ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోవడం లేదని నచ్చచెప్పటానికి ప్రయత్నించారు.

ఓడలో బయలుదేరి, తన ఏరియా దక్షిణ భాగమంతా తిరిగిన తర్వాత, ఉత్తరం వైపునున్న బెస్తవాడలన్నీ సందర్శించాలనుకున్నాడు బిషప్. ఒక సాయంత్రం, దినమంతా పనిచేసిన తర్వాత ఆయన డెక్ మీది విశ్రాంతి తీసుకుంటున్నాడు. నీళ్ళు లోతుగా ఉండకపోవడం వల్ల ఓడ సముద్ర తీరానికి చాలా దూరంగా నిల్చిపోయింది. ఎండలకు గాలి స్థంభించింది. దూరంగా నల్లమేఘాలు అలుముకుంటున్నాయి. కాని మబ్బుల చాటు నుండి సూర్యుడొకసారి వెలిగిన వెలుగులో సుదూరంలో కొన్ని ఇంటి కప్పులు రోజా రంగులో మెరుస్తూ కనిపించాయి.

"అదే వూరు?" అడిగాడు కెప్టెన్‌ని.

"క్రాస్ నావ్‌క్స్ అంటారనుకుంటాను". కొద్దిగా సంశయించిన తర్వాత, "అదొక చిన్న వూరు. కొండలకు, సముద్రతీరానికి మధ్య నుండి బహుశా ఒక వంద ఆత్మలుంటాయనుకుంటాను" అన్నాడు. (మనుష్యులను రష్యాలో సాధారణంగా ఆత్మలంటారు. ఇంగ్లాండులో చేతులు అంటారు).

"నూరు ఆత్మలా?" బిషప్ రెట్టించాడు. "అదీ ప్రపంచానికీ, నాగరికతకు దూరంగా. మనం అక్కడికి వెళ్ళి తీరాలి" అన్నాడు.

వెంట వచ్చిన పూజారులిద్దరూ భుజాలు వ్రేలాడేశారు. కాని ఏమీ మాట్లాడలేదు. తాము వద్దన్నా ప్రయోజనముండదని వాళ్ళకు తెలుసు. కాని ఈసారి కెప్టెన్ వారికి సహాయంగా నిలిచాడు.

"అది దాదాపు అయిదు మైళ్ళ దూరంలో వుంది. నావికులు చాలా అలసిపోయి యున్నారు. పోవటమైతే సులభంగానే పోవచ్చుగానీ, తిరిగి రావటం సులభం కాదు. సముద్రం మీద గాలి వ్యతిరేకంగా వీస్తుంది. చాలా ప్రయాస పడాల్సి వస్తుంది" అన్నాడు.

"రేపు ఆదివారం. నావికులు కావాలంటే రోజంతా విశ్రాంతి తీసుకోవచ్చు. దయచేసి పడవను తీసి అక్కడికి నడపమని చెప్పండి. ఇది నా కోసం కాదు" అన్నాడు అభ్యర్థనా పూర్వకంగా.

కెప్టెన్ అర్థం చేసుకున్నాడు. పడవను సిద్ధం చేశాడు. లెర్మన్ టోప్ అనే నావికుడు, పడవ తీరం చేరగానే, బిషప్‌గారిని ఇతన చేతుల్లోకి తీసుకుని ఒడ్డుకు చేర్చాడు. ఆయన తడవకుండా ఆ యిద్దరు పూజా


ఆంగ్లమూలం: ఫ్రాంక్ హారిస్
స్వేచ్ఛానువాదం: చీమలమర్రి శ్రీనివాసమూర్తి

# అనగనగా ఒక మంచి కథ...




రులు కూడా వాళ్ళ తంటాలేవో వాళ్ళు పడి దరి చేరారు.

తీరం చేరగానే, ఎదురుగా ఒక వృద్ధుడు గొడ్డలితో కట్టెలు కొడుతూ కన్పించాడు.

ఆయన ముందాగి, "ఇక్కడ చర్చి ఎక్కడ? అని అడిగాడు బిషప్.

"చర్చా! ఇక్కడటువంటిదేదీ లేదే!" ఆశ్చర్యపోయాడు ముసలితను.

"ఇక్కడెవరైనా పోప్‌గానీ, ప్రీస్ట్‌గానీ లేరా?"

"అంటే ఏమిటి?" ఆ ముసలాయన అయోమయంగా చూశాడు.

"ఇక్కడ ఎవరైనా చనిపోతున్న వారిని పరామర్శించటానికి, వారి కోసం దైవ ప్రార్థన చేయటానికి రోగులైన ఆడవాళ్ళను, పిల్లలను చూడడానికి ఎవరూ లేరా?" అడిగాడు బిషప్.

"అవునవును... మాకొక పరిశుద్ధాత్ముడు న్నాడు" నిటారుగా లేచి నిలబడుతూ దాదాపు అరచినంత పనిచేశాడతను.

"పరిశుద్ధుడా? ఎవతరను?" విస్తుపోయాడు బిషప్.

"ఆయన చాలామంచివాడు. యోగి లాంటి వాడు. అవసరమున్న వారిని అన్ని విధాల ఆదుకుంటాడు"

"ఆయన క్రైస్తవుడా"

"అహ...నేనలా అనుకోను. అసలా పదమే మేం వినలేదు" అన్నాడతను తల అడ్డంగా వూపుతూ.

"అతను సేవ చేసినందుకు మీరు డబ్బు చెల్లిస్తారా?"

"లేదు. ఆయన ఏమీ తీసుకోడు"

"మరి ఆయన ఎలా బతుకుతాడు?"

"వూలాగే ఆయన కూడా జీవిస్తాడు. అతని కున్న చిన్న తోటలో పని చేసుకుంటాడు"

"అయితే ఆయన ఇల్లు నాకు చూపిస్తావా" అభ్యర్థిస్తున్నట్లుగా అడిగారు బిషప్.

ఆ వృద్ధుడు తన చేతిలోనున్న గొడ్డలిని పక్కన పెట్టి, విసిరేసినట్లున్న గుడిసెల మధ్యగా దారితీశాడు. కొన్ని నిముషాల తర్వాత కాటేజీలు పెరుగుతున్న ఒక విశాలమైన చతురస్ర స్థలంలోకి చేరారు. అందరి గుడిసెలాగే ఉన్న ఒక గుడిసె ముందు ఆగాడు. ఆ గుడిసె కూడా

(మిగతా భాగం పత్రికలో చదవండి)

వచ్చే సంచికలో ప్రారంభం!

# [illegible] మందుల మాంత్రికుడు



## డా॥ యల్లాప్రగడ సుబ్బారావు జీవిత చరిత్ర

కమనశర్మ

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai, Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Graphics, 1-8-540/2l, Chikkadpally, Hyderabad - 500 020.

చందాదారులు కండి!
కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

స్వదేశీ చందా వివరాలు :

12 సంచికలకు :: రు. 270 మాత్రమే!
(రు. 30 ఆదా!)
24 సంచికలకు :: రు. 510 మాత్రమే!
(రు. 90 ఆదా!)
36 సంచికలకు :: రు. 765 మాత్రమే!
(రు. 135 ఆదా!)
48 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)
60 సంచికలకు :: రు. 1275 మాత్రమే!
(రు. 225 ఆదా!)
100 సంచికలకు :: రు. 2100 మాత్రమే!
(రు. 400 ఆదా!)
జీవిత చందా : రు. 6000 మాత్రమే!

విదేశీ చందా వివరాలు:

సర్‌ఫేస్ మెయిల్ ద్వారా
12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

ఎయిర్ మెయిల్ ద్వారా
12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

చందా కూపను
(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :..........................................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ............................................................................
.......................................................................................................
.......................................................................................................
.......................................................................................................

ఫోన్ నెం. : పిన్ [ ][ ][ ][ ][ ][ ]

Sub. Code No. [ ][ ][ ][ ]

Amount Rs..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs.**50/-** (for amounts upto Rs. 1000/-) and Rs.**65/-** (for amounts above Rs. 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

193

1-9-286/2/P,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

Your e-mail ID : ...............................................................